అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 05 మార్చి 2024 పేజీలు : 04

# వరదాపురం సూరి-పరిటాల వర్గీయుల మధ్య ఘర్షణ

- సూరి వర్గానికి చెందిన 15 నుంచి 20 వాహనాలు ధ్వంసం - పరిటాల వర్గానికి చెందిన ఐదు వాహనాలు ధ్వంసం
- బత్తలపల్లిలో ఇరు వర్గాల కవ్వింపులతో సుమారు 3 గంటలపాటు ఉద్రిక్తత






ఇరు వర్గాల మధ్య ఘర్షణ, గాయపడిన, వాహనాలు ధ్వంసమైన దృశ్యాలు

**ధర్మవరం రూరల్, మార్చి 4 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బత్తలపల్లిలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ వర్గీయులు, ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ వర్గీయుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో ఇరు వర్గాకలు చెందిన 20 నుంచి 25 వాహనాలు ధ్వంసం అయ్యాయి. సోమవారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు అధ్యక్షతన పెనుకొండ సమీపాన జరిగే రా కదలిరా బహిరంగ సభకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ, టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ పోటాపోటీగా వాహనాలను ఏర్పాటు చేయడంతో ఉద్రిక్తతలకు దారి తీసింది. పరిటాల శ్రీరామ్‌కు ధీటుగా వరదాపురం సూరి కూడా బహిరంగ సభకు నియోజకవర్గ వ్యాప్తంగా తమ తమ వర్గీయులను తరలించడానికి వందలాది వాహనాలను ఏర్పాటు చేయడంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల నుంచి బత్తలపల్లి మీదుగా చంద్రబాబు బహిరంగ సభకు వెళ్తున్న వరదాపురం సూరికి చెందిన వాహనాలను అడ్డుకునే ప్రయత్నంలో బత్తలపల్లి కూడలిలో ఘర్షణ చోటు చేసుకుంది. వరదాపురం సూరి వర్గీయులకు చెందిన పలు వాహనాలను పరిటాల వర్గీయులు ధ్వంసం చేశారు. పరిటాల వర్గీయుల దౌర్జన్యం నశించాలంటూ వైసీపీ కోవర్ట్ పరిటాల డౌన్‌డౌన్ అంటూ బత్తలపల్లి కూడలిలో వరదాపురం సూరి వర్గీయులు నిరసనకు దిగారు. కూడలిలో అరుపులు, కేరింతలతో, కవ్వింపు చర్యలతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఒకానొక సమయంలో టిడిపి కార్యాలయం వద్ద గుమిగూడిన పరిటాల వర్గీయులతో తలపడటానికి ఈలలు వేస్తూ అరుపులతోదూసుకెళ్లడంతో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అదే సమయంలో బత్తలపల్లికి చెందిన పరిటాల వర్గీయుల వాహనం రావడంతో వరదాపురం సూరి వర్గీయులు ధ్వంసం చేశారు. చంద్రబాబునాయుడు బహిరంగ సభకు తాము వెళ్తే తప్పేమిటంటూ సూరి వర్గీయులు ప్రశ్నించారు. ఎవరి అభిమానం వారిదని, గోనుగుంట్ల సూర్యనారాయణ అభిమానులమైన మేము ధర్మవరం నియోజకవర్గం నుంచి వందలాది వాహనాల్లో తరలి వెళ్తుండడంతో ఓర్వలేక పరిటాల వర్గీయులు దౌర్జన్యానికి పాల్పడ్డారంటూ విమర్శించారు. అదే సందర్భంలో పరిటాల వర్గీయులు మాట్లాడుతూ.. వరదాపురం సూరి వర్గీయులు ఉద్దేశ పూర్వకంగానే పార్టీ కార్యాలయం వద్దకు రాగానే రెచ్చగొట్టేలా ప్రవర్తించారంటూ విమర్శించారు. ఇరు వర్గాలకు చెందిన దాదాపు ఆరు మందికి స్వల్ప గాయాలయ్యాయి. ఇరువర్గాలకు చెందిన వాహనాలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బత్తలపల్లి సిఐ, ఎస్ఐ, పోలీస్ సిబ్బంది చంద్రబాబు బహిరంగ సభ బందోబస్తుకు వెళ్లడంతో ఏఎస్ఐ, ముగ్గురు పోలీస్ సిబ్బందితో ఉద్రిక్తతలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. ముదిగుబ్బ, ధర్మవరం టౌన్ సిఐలు యతీంద్ర, సుబ్రహ్మణ్యం తమ సిబ్బందితో బత్తలపల్లికి చేరుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. విషయం తెలియగానే చంద్రబాబు బందోబస్తుకు వెళ్లిన బత్తలపల్లి ఎస్సై శ్రీనివాసులు తమ సిబ్బందితో టిడిపి కార్యాలయం వద్ద బత్తలపల్లి కూడలిలోను ఇరు వర్గాలు లేకుండా పంపించి వేయడంతో సమస్య సర్దుమణిగింది. ప్రస్తుతానికి ప్రశాంతంగా ఉన్న ఇరు వర్గాల మధ్య నెలకొన్న ఘర్షణ వాతావరణం ఎటు దారి తీస్తుందోనని ఇరు వర్గాలకు చెందిన వర్గీయులు ఆందోళన చెందుతున్నారు.

# అభివృద్ధే నా ఆకాంక్ష

- విధ్వంసమే జగన్ లక్ష్యం
- ఉమ్మడి జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగాచేశా
- వచ్చే ఎన్నికల్లో 14 అసెంబ్లీ,2 పార్లమెంట్ స్థానాలు తెలుగుదేశం విజయం సాధిస్తుంది
- పెనుకొండ రా కదలి రా సభలో నారా చంద్రబాబునాయుడు



మాట్లాడుతున్న చంద్రబాబు.

**పెనుకొండ మార్చి04 ప్రభాతవార్త**

అభివృద్ధే నా ఆకాంక్ష.. విధ్వంసమే జగన్ లక్ష్యం అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. హిందూపురం పార్లమెంట్ పరధిలోని పెనుకొండ కియా కార్ల పరిశ్రమ సమీపంలో రా కదలిరా భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..ఉమ్మడి అనంతపురం జిల్లా అంటే తనకు ఇష్టమన్నారు. జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపామన్నారు. కియా పరిశ్రమ ఏర్పాటు తో 50 వేల ఉద్యోగాలు కల్పించామన్నారు.తెలుగుదేశం మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే ఇక్కడ పరిశ్రమలు వచ్చేవన్నారు. మేము అభివృద్ధి చేస్తే వైకాపా సైకోలు దోచుకు తింటున్నారన్నారు. స్థానిక ఎమ్మెల్యే శంకరనారాయణ తన తమ్ముళ్లుతో వేలా కోట్లు దోచుకున్నారని ఆయన ఆరోపించారు. కళ్యాణ దుర్గం నుంచి మంత్రి ఉషశ్రీ పెనుకొండ కు వచ్చారు. అందిన కాడికి దోచుకుని ఇక్కడి వచ్చింది. అక్కడ చెతన్త ఇక్కడ బంగారం అవుతుందా? అని బాబు ప్రశ్నించారు. ఇక్కడికి వచ్చినచెత్త పై పోటీకి సవితను పెట్టా అనిన అన్నారు. రాప్తాడులో మరో తోపు ఉన్నాడు..అతడు దోచుకోవడంలో పెద్ద తోపు అని ఎద్దేవా చేశారు. ధర్మవరంలో కేటుగాడు ఉన్నాడు..ఉదయం లేవగానే గుడ్‌మార్నింగ్ పేరుతో భూకబ్జాలకు పాల్పడుతున్నారు. గుర్రాలపై స్వారీ చేయడం ఈ కేటుగాడికి అభిరుచి,ఇసుక,మైనింగ్ లో ఇతను కేటుగాడు అని బాబు ఆరోపించారు. కదిరిలో మరో పెద్ద అనకొండ ఉంది.. ఈ ఎమ్మెల్యే అవినీతిలో పెద్ద అనకొండ అన్నారు. పుట్టపర్తి దుద్దకుంట అవినీతి కుంట అని ద్వజమెత్తారు. మడకశిర తిప్పేస్వామి మడకశిరకు పట్టిన చీడ అన్నారు. ముడుపులిస్తే తప్ప ముందుకు కదలరన్నారు. ఇలాంటి ఎమ్మెల్యేలు మీకు కావాలా? అన్ని ప్రజలను ఉద్దేశించి ప్రశ్నించారు. బెంగళూరు నుంచి కర్నూలు వరకు పరిశ్రమలు తీసుకువస్తామన్నారు. పేరురూ ప్రాజెక్టు పూర్తి చేసి అనంతపురం జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. గోరంట్లకు తాగునీరు, సాగునీరు అందిస్తామన్నారు. హార్టికల్చర్ హబ్‌గా అనంతపురం జిల్లాను మారుస్తామన్నారు. సంపద సృష్టించి, రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. మీరు పది అడుగులు వేయండి మేము వంద అడుగులు వేస్తాం అన్నారు. ఉమ్మడి జిల్లాలో 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.కె.పార్థసారథి, కాల్వశ్రీనివాసులు, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు పరిటాల సునీత, పల్లె రఘునాథ్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలకృష్ణ, గుండుమల తిప్పేస్వామి, అనీల్‌కుమార్, ప్రభాకర్‌చౌదరి,పరిటాల శ్రీరామం, జనసేన నాయకులు వరుణ్, చిలకం మదుసూదన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సవిత.



సభవేదికపై తెదేపా, జనసేన నాయకులు

**అభివృద్ధికి నిదర్శనం కియా... విధ్వంసానికి నిదర్శనం ప్రజావేదిక: సవిత**

అభివృద్ధికి నిదర్శనం చంద్రబాబు తెచ్చిన కియా పరిశ్రమ అని, విధ్వంసానికి నిదర్శనం జగన్‌రెడ్డి కూల్చిన ప్రజావేదిక అని పెనుకొండ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవిత అన్నారు. రా కదలిరా సభలో ఆమె మాట్లాడుతూ బడుగులు పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. నేను కురుబ సామాజిక వర్గం మహిళలను పెనుకొండకు అభ్యర్థిగా ఎంపిక చేసినందుకు చంద్రబాబుకు రుణపడి ఉంటానన్నారు. మా తండ్రి ఎస్.రామచంద్రారెడ్డి తెలుగుదేశం పార్టీ 14 శాఖాలకు మంత్రిగా నియమించి ఉన్నత స్థానం కల్పించిందన్నారు. పెనుకొండలో అత్యధిక మేజార్టీతో విజయం సాధించి చంద్రబాబుకు బహుమతిగా ఇస్తామన్నారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. సైకో జగన్‌ను తగిన బుద్ధి చెప్పి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ఆమె కోరారు.

# అనంత రైతులకు చంద్రబాబు హామీలు

- జన సమీకరణలో పోటీ పడ్డ నాయకులు - బత్తలపల్లిలో వరదాపురం సూరి, పరిటాల శ్రీరామ్ మద్దతు దారులు ఘర్షణ - వాహనాలు ధ్వంసం



ప్రసంగిస్తున్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో**

ఉమ్మడి అనంతపురం జిల్లా రైతులకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు హామీలు గుప్పించారు. తేదేపా అధికారంలోకి వస్తే ఏం చేస్తాడన్నది కూడా పెనుకొండ సభలో వెల్లడించారు. ఒకవైపు టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తే ఏం చేయబోతానన్నది కూడా ప్రకటించడం గమనార్హం. అనంత రైతులు సోలార్‌ను ఉత్పత్తి చేస్తే సోలార్ పంపు సెట్లను ఉచితంగా ఇస్తానని చంద్రబాబు హామీ ఇచ్చారు. సాగునీటి పరంగా టిడిపి హయాంలో హంద్రీనీవాకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చానని, డిటిపి, బైరవాని తిప్ప ప్రాజెక్టు తదితర నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు సాగునీటి సౌకర్యాలను పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. సాగునీటి పరంగా రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. పెనుకొండ సభలో వాలెంటీర్లను కొనసాగిస్తామని తాము కూడా ఇంటింటికీ పెన్షన్లు పంపిణీ చేస్తామని చంద్రబాబు చెప్పడం విశేషం. పెనుకొండ సభలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పాల్గొంటున్నాడని భారీ ఎత్తున జన సమీకరణ చేసేందుకు ధర్మవరం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణలు పోటీ పడ్డారు. బత్తలపల్లిలోని ధర్మవరం రోడ్డులో ఇటీవల పరిటాల శ్రీరామ్ టిడిపి కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ముదిగుబ్బ వైపు నుంచి గోనుగుంట్ల సూర్యనారాయణ మద్దతు దారులు ప్రత్యేక వాహనాల్లో చంద్రబాబు సభకు వెళ్తుండగా బత్తలపల్లి ధర్మవరం రోడ్డులో ఏర్పాటు చేసిన టిడిపి కార్యాలయం వద్ద ఇరు వర్గాలకు చిన్నపాటి సంఘటన జరిగింది. ఇరు వర్గాలు కవ్వింపు చర్యలకు పాల్పడి వాహనాల

మిగతా 2 లో...

# చంద్రబాబు సభ విజయవంతం చేయాలన్నదే గోనుగుంట్ల లక్ష్యం

- 1000కి పైగా వాహనాలతో జన సమీకరణ - గోనుగుంట్ల కార్యాలయానికి పూర్వ వైభవం




భోజనం వడ్డిస్తున్న గోనుగుంట్ల సూర్యనారాయణ , గోనుగుంట్ల కార్యాలయం వద్ద ఒక వైపున నిలబడిన వాహనాలు

**ధర్మవరం టౌన్, మార్చి 4 ప్రభాతవార్త**

చంద్రబాబునాయుడు సోమవారం కియా ఫ్యాక్టరీ వద్ద నిర్వహిస్తున్న 'రా.... కదలిరా!! సభ విజయవంతం కావాలన్న ఏకైక లక్ష్యంతో గోనుగుంట్ల సూర్యనారాయణ పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1000కి పైగా వాహనాలను ఏర్పాటు చేసి జనాన్ని తరలించారు. ధర్మవరం నియోజకవర్గంలో 300 వాహనాలతో జనాన్ని సభకు తరలించడం గమనార్హం. నియోజకవర్గం నుండి వెళ్ళే వాహనాలన్నీ ధర్మవరంలోని గోనుగుంట్ల కార్యాలయం వద్దకు వచ్చి అక్కడ ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమంలో పాల్గొనా లన్న సూరీ సూచన మేరకు వాహనాలన్నీ అక్కడకు చేరుకున్నాయి. విందు భోజనం ఆరగించి తమకు ఏర్పాటు చేసిన వాహనాల్లో చంద్రబాబు సభకు తరలివెళ్ళారు. గోనుగుంట్లతో ఫోటోలు దిగేందుకు ఎగబడి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జనం చేసిన కేరింతలు, నినాదాలు మిన్నంటాయి. గోనుగుంట్ల నాయకత్వం వర్థిల్లాలని, కాబోయే మా ఎంఎల్ఏ గోనుగుంట్ల సూర్యనారాయణే నంటూ నినదించారు. జనంలో ఉత్సాహం ఉవ్వెత్తున ఎగసిపడింది. దీన్ని చూస్తే గోనుగుంట్ల కార్యాలయానికి పూర్వ వైభవం వచ్చినట్లనిపించింది. కార్యాలయం జన సందడితో కిక్కిరిసి పోయింది. ఇందులో పాత ముఖాలకన్నా కొత్త ముఖాలు అత్యధికంగా కనిపించాయి. వచ్చిన వారిని ఆప్యాయంగా పలుకరిస్తూ గోనుగుంట్ల స్వయంగా భోజనం వడ్డించడం విశేషం. వాహనాలకు అతికించిన పసుపు పచ్చని స్టిక్కర్లలో మండలం పేరుతో పాటు 'అభివృద్ధి చెందాలంటే మళ్ళీ మీరే రావాలి' అన్న నినాదం మాత్రమే ఉండడం కొసమెరుపు. పట్టణ ప్రధాన వీధుల్లో ఎడతెగక వస్తున్న వాహనాల సముదాయాన్ని చూసిన పట్టణ ప్రజలు ముక్కున వేలేసుకున్నారు. ఈ సందర్భంగా గోనుగుంట్ల సూర్యనారాయణ బలము, బలగంపై చర్చించుకున్నారు. చంద్రబాబునాయుడు మీద ఉన్న అభిమానంతోనే గోనుగుంట్ల ఈ చర్యలు తీసుకున్నట్లు పలువురు చెప్పుకున్నారు. పెద్ద ఎత్తున వాహనాలతో జనాన్ని తరలించడంతో, చంద్రబాబు సమక్షంలో గోనుగుంట్ల సూర్యనారాయణ టిడిపిలో చేరుతారన్న సమాచారం పట్టణంలో హల్‌చల్ చేసింది.

**పరిటాల వర్గం అనుచితచర్యలను ఛీ కొట్టిన జనం :** గోనుగుంట్ల సూర్యనారాయణ సౌజన్యంతో చంద్రబాబు సభకు జనంతో తరలివెళుతున్న వాహనాలపై రాళ్ళదాడి చేసిన పరిటాల వర్గం చర్యలకు పెద్దఎత్తున నిరసన వ్యక్తం అయ్యింది. ముదిగుబ్బ నుండి వస్తున్న 136 వాహనాలు బత్తలపల్లిలోకి రాగానే పరిటాల వర్గానికి చెందిన కొందరు వాహనాలపై మూకుమ్మడిగా రాళ్ళదాడి చేయగా అద్దాలు పగలడంతో పాటు పలువురు గాయపడిన ఘటన విదితమే. ఈ సంఘటన నియోజకవర్గంలో చర్చనీయాంశం అయ్యింది. పరిటాల వర్గం చేసిన ఈ చర్యలను దుశ్చర్యలుగా తప్పుపట్టారు. టిడిపి వారికి రూపాయికూడా ఖర్చులేకుండా నియోజకవర్గం నుండి వందల వాహనాలతో వేలమంది జనాన్ని తరలించడం ప్రశంసనీయమని అయితే చంద్రబాబు సభకు జనం రానీయకుండా అడ్డగించడంలో అంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నించారు. గోనుగుంట్ల సూర్యనారాయణ శాంతికాముకుడు కావడంతోనే పెద్ద ఘర్షణ వాతావరణం తప్పిందని జనం అనుకోవడం కనిపించింది.

# ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి

- ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి
- ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ కచ్చితంగా ఓటును ఉపయోగించుకోవాలి - జిల్లా కలెక్టర్‌ఎం.గౌతమి




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్‌ఎం.గౌతమి

**అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త బ్యూరో**

సార్వత్రిక ఎన్నికల్లో 100 శాతం ఓటింగ్ నమోదుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా ఓటింగ్ శాతం పెంచడంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనల మేరకు జిల్లాలో ఓటింగ్ శాతం పెంచేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఓటింగ్ శాతం పెంచడం అనే అంశాన్ని చాలా సీరియస్‌గా తీసుకోవాలన్నారు. స్వీప్ యాక్టివిటీల్లో భాగంగా కేటాయించిన షెడ్యూల్ మేరకు జిల్లాలోని అసెంబ్లీ నియోజకవర్గాల వారిగా ఇంతకు ముందు తక్కువ ఓటింగ్ నమోదైన చోట ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో తక్కువ ఓటింగ్ నమోదైన మొదటి 10 పోలింగ్ స్టేషన్ల పరిధిలో అధికారులు పరిశృలన చేసి ఓటింగ్ శాతం పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు అనేది తెలియజేయాలన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు గురికాకూడదు అనే అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఓటు హక్కు కల్పించిన ప్రతి ఒక్కరూ కచి ్చతంగా ఓటును ఉపయోగించుకోవాలని తెలపాలన్నారు. డిఆర్‌డిఏ, మెప్మా పరిధిలో మహిళా సంఘాల సభ్యులతో ఏ సమావేశం నిర్వహించినా ఓటు హక్కుపై అవగాహన కల్పించాలన్నారు. విద్యా సంస్థల్లో, పాఠశాలల్లో లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేశామని, క్యాంపస్ అంబాసిడర్స్ ఏర్పాటు చేసి వారికి జాబ్ చార్ట్ ఇచ్చామని, క్యాంపస్ అబాసిడర్స్ టీచర్లు, వారి కుటుంబాలు, విద్యార్థులు ఓటు హక్కు నమోదు చేసుకున్నారా లేదా అనే చూడాలన్నారు. సంబంధిత రిటర్నింగ్ అధికారులు సోషల్ మీడియా టీంలను ఏర్పాటు చేసుకొని ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ట్విట్టర్ అకౌంట్స్ ప్రారంభించాలని, ఓటింగ్ శాతం పెంచడం, ఓటు వేయడంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఆర్టిసి అధికారులు బస్సుల వెనకాల ఓటు వేయడంపై పోస్టర్లను అతికించాలని, బస్టాండ్‌లో ఆడియో విజువల్స్, స్క్రోలింగ్ ఇవ్వాలన్నారు. జిల్లాలోని గుత్తి, గుంతకల్లు తదితర రైల్వే స్టేషన్లలో టివిలలో ప్రచారంచేయాలని, హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలన్నారు. మున్సిపల్ కార్పోరేషన్‌లలో కూడా ఎలక్షన్ హోర్డింగ్స్ పెట్టాలన్నారు. ప్రైవేట్, జూనియర్ కళాశాలల్లో, పాఠశాలల్లో పిల్లల్లో అవగాహన తీసుకురావాలని, వారు వారి తల్లిదండ్రుల్లో అవగాహన తీసుకువచ్చేందుకు అవకాశం ఉంటుందని, స్వీప్ యాక్టివిటీల కింద పోస్టర్లను వేయాలన్నారు. ఆల్ ఇండియా రేడియోలో కూడా ఎన్నికల ఓటింగ్‌పై ప్రచారం చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో మాల్‌ప్రాక్టీస్ ఎక్కడైనా జరుగుతున్న సమాచారం అందించాలన్నారు. ట్రాన్స్ జెండర్స్, సెక్సువల్ వర్కర్స్‌ను గుర్తించి వారి చేత ఓటు వేయించాలన్నారు. పోలింగ్‌బూత్ వారీగా అవగాహన కల్పించాలని, అర్బన్ ప్రాంతాల్లో ఓటింగ్ తక్కువ ఉన్న చోట ఓటు వేయడంపై అవగాహన మరింత పెంచాలన్నారు. జిల్లాకు కేటాయించిన ఐకాన్‌తో మాట్లాడి ఓటింగ్ నమోదుపై అవగాహన కల్పించాలన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే వారిని గుర్తించి వారి చేత ప్రచారం చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ సూచనలు పాటించి జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడంపై అన్ని విధాలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ లలితా భాయి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, ఈఆర్‌ఓలు జి.వెంకటేష్, రాణి సుస్మిత, వి.శ్రీనివాసులురెడ్డి, కరుణకుమారి, రాంభూపాల్‌రెడ్డి, వి.శ్రీను, వసంతబాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, డిపిఓ ప్రభాకర్‌రావు, ఆకాశవాణి కేంద్రం ప్రోగ్రాం అధికారి నాగేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

04ATP04_04ATP04.qxd 04-03-2024 PM 11:35 Page 1



## భూ పంపిణీ విధానం నిరంతర ప్రక్రియ...మెట్టు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



ఇరువురు భూ పంపిణీ పట్టాలు అందిస్తున్న దృశ్యం

రాయదుర్గం, మార్చి 04 ప్రభాతవార్త:

రాష్ట్రంలో భూమిలేని పేద ప్రజలకు ప్రభుత్వం భూ పంపిణీ ప్రక్రియను నిరంతరంగా కొనసాగిస్తుందని స్థానిక ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద అసైండ్ భూమి పట్టాల, ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్ఆర్‌సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డితో పాటు ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాయదుర్గం తప్ప అసైండ్ భూ పట్టాలను ఏ నియోజకవర్గంలో చేపట్టలేదని తన సొంత కృషితోనే పేదలకు భూమి పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఆయా మండలాల ఎంపిపిలు ఒత్తిడి మేరకు, సూచనల మేరకు భూ పంపిణీకి ప్రత్యేకంగా ఫైల్ తీసుకెళ్లి సిద్ధం చేసుకుని వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం భూసేకరణ చానా కష్టమైన పని అని డబ్బు ఉన్న ఆసాములు ఎక్కడా భూమిలేకుండా కొనేశారని పేర్కొన్నారు. ఎప్పుడు రాయదుర్గం ప్రజల క్షేమం కోరి రాజకీ యాలు చేస్తానన్నారు. నాకు టికెట్ రాకపోయినా రాయదుర్గం ప్రజల మధ్యనే ఉంటానని అన్నారు.

**అధికారుల పై అసహనం వ్యక్తం చేసిన మెట్టు**

సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన అసైండ్ భూమి పట్టాల పంపిణీ కార్యక్రమంలో హాజరైన మెట్టు గోవిందరెడ్డి అధికారుల పై అసహనం వ్యక్తం చేశారు. కనీసం ఎంతమందికి పంపిణీ చేస్తారని వివరాలు ఇవ్వకపోతే ఎలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆయా మండలాల తహసీల్దార్లు అప్పటికప్పుడే జాబితాను తయారుచేసి మెట్టు గోవిందరెడ్డికి అందించారు. అనంతరం బొమ్మనహాళ్, హీరేహాళ్, గుమ్మఘట్ట, రాయదుర్గం మండలాలకు గాను 189మంది పేదలకు భూ పంపిణీ పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, నాయకులు వన్నూరుస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ కొనుగోలు పథకంతో దళిత మహిళలకు మేలు...

### దళిత కూలీలకు భూములు కేటాయించి రైతులుగా మార్చిన పార్టీ తెలుగుదేశం...కాలవ



మహిళలతో 47వ సెల్ఫీ విడియోను విడుదల చేస్తున్న కాలవ

డి.హీరేహాళ్, మార్చి 04 ప్రభాతవార్త:

సమాజంలో ఆర్థిక, సామాజిక అంతరాలు తొలగించాలని తెలుగుదేశం పార్టీ ఆది నుంచి బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా, ఆర్థికంగా పెద్ద పీట వేసిందని రాయదుర్గం టిడిపి ఇన్‌చార్జి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీ ఛాలెంజ్‌లో భాగంగా టిడిపి హయాంలో భూమి కొనుగోలు పథకం ద్వారా లబ్ది పొందిన దళిత మహిళలతో మండలంలోని మురడి గ్రామంలో సోమవారం ఆయన 47వ సెల్ఫీ వీడియోను విడుదల చేశారు. చంద్రబాబు నాయుడు 2014-19 మధ్య కాలంలో నిరుపేద దళిత వ్యవసాయ కూలీలకు భూములను కేటాయించి ఆదుకున్నారన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో ఎంతో మంది భూమి లేని దళిత కూలీల మహిళలకు వ్యవసాయ భూము లను కేటాయించి, వారిని రైతులుగా మార్చిన ఏకైక ప్రభుత్వం తెలు గుదేశమేనన్నారు. దళితుల అభ్యున్నతికి, పాటుపడు తున్న ఇలాంటి సంక్షే మ పథకాలను జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కొనసాగి ంచడం లేదని కాలవ ప్రశ్నించారు. దళితులకు అడుగడుగునా ద్రోహం చేస్తున్న ఏకైక ప్రభుత్వం వైసీపీనేనని ఆయన విమర్శించారు. దళితుల అభివృద్ధికి వారు సొంతంగా ఉపాధి అవకాశాలు పొందడానికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కృషి చేసిందని ఆయన గుర్తు చేశారు. తమ పాలనలో రాయదుర్గం నియోజ కవర్గంలో భూమిలేని 85దళిత కుటుంబాలకు రూ.6.64కోట్ల ఖర్చుతో 241.50 ఎకరాల భూమిని కేటాయించామని గుర్తు చేశారు. తమకు సొంత భూములు ఉన్నాయని, సమాజంలో తలెత్తుకొ ని తిరిగేలా దళితులను టిడిపి తయారు చేసిందన్నారు. ఐదేళ్లు ఎమ్మెల్యే, ఆరేళ్లు ఎమ్మెల్సీగా ఉన్న మెట్టు లాంటి అసమర్థులకు ఓటు వేస్తే దళితులకు తీరని అన్యాయం జరుగుతు ందన్నారు. దళితులకు మేలు జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని, రాయదుర్గంలో దళితులు అభివృద్ధి చెందాలంటే తాను 50వేల మెజార్టీతో గెలవడానికి అందరూ మనస్పూర్తిగా ఆశీర్వదించి సైకిల్ గుర్తుపై ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాధిత కుటుంబాలకు జగన్ చేయూత

### - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి



చెక్కులను పంపిణీ చేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి



లబ్దిదారులతో ఆలూరు సాంబశివారెడ్డి, ఎం.వీరాంజినేయులు

శింగనమల, మార్చి 4 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందిస్తున్న సంక్షే మ పథకాలతోపాటు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద బాధిత కుటుం బాలకు ఆర్థిక చేయూతనందిస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లోని బాధిత కుటుంబాలకు ఆలూరు సాంబశివా రెడ్డి, సమన్వయ కర్త ఎం.వీరాంజినేయులు ముఖ్యమంత్రి సహాయ నిధిచెక్కు లను పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలు వారి ఆర్థిక సమ స్యలను ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి దృష్టికి తీసుకు రావడంతో స్పందించి ముఖ్య మంత్రి సహాయ నిధి కింద 17 కుటుంబాలకు 25.31 లక్షలు మంజూరు చేయించారు. ముఖ్యమంత్రికి జొన్నలగడ్డ పద్మావతికి ఆలూరు సాంబశివారెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోవైసీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## నారా చంద్రబాబునాయుడుని కలిసిన బండారు శ్రావణిశ్రీ



నారాచంద్రబాబునాయుడుకి పూల బొకేను అందిస్తున్న బండారు శ్రావణిశ్రీ

శింగనమల, మార్చి 4 ప్రభాతవార్త

పెనుకొండలో రా కదలి రా బహి రంగ సభకు విచ్చేసిన టిడిపి అధినేత నారా చంద్రబాబునాయు డును సోమ వారం శింగనమల టిడిపి అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందిం చారు. ప్రస్తుం నియోజకవర్గం లోని పరిస్థితులపై వారు చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ఫిరంగి గుండు

### బహుకరించిన పులేరు వైసీపీ యువ నాయకులు సురేష్‌రెడ్డి




మంత్రికి ఫిరంగిని అందజేస్తున్న దృశ్యం

గోరంట్ల, మార్చి 4 ప్రభాతవార్త

రాష్ట్ర మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ఫజరంగి గుండును పులేరు సురేష్‌రెడ్డి బహుకరించారు. సోమవారం తిరుపతిలో మంత్రిపెద్దిరెడ్డి నివాసంలో మడకశిర పరిశీలకులు పోకుల అశోక్‌కుమార్ సమక్షంలో ఫిరంగి గుండును గోరంట్ల మండలంలోని పులేరు గ్రామానికి చెందిన వైఎస్ ఆర్‌సిపి యువ నాయకుడు సురేష్‌రెడ్డి బహుకరించారు. ఈ సందర్భంగా సురేష్‌రెడ్డి ఫిరంగి గుండును అందించడం పట్ల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శెట్టి చిన్నయ్యపల్లి సురేందర్‌రెడ్డి, అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ స్కూల్స్‌లో ఒకటో తరగతికి దరఖాస్తు చేసుకోండి





ప్రదర్శించాల్సిన పోస్టర్లు 1, 2

అనంతపురం న్యూటౌన్, మార్చి 4 ప్రభాతవార్త

విద్యాహక్కుచట్టం 12-1(సి) కింద ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠ శాలల్లో ఒకటవ తరగతి విద్యార్థుల అడ్మిషన్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈ నెల 5వ తేది నుంచి 25వ తేది వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలని డిఇఓ బి.వరలక్ష్మి సోమవారం ఒకప్రకటన లో తెలిపారు. కావున మంగళవారం నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్స్లు ప్రారంభ మవుతాయన్నారు. ఈ విషయాన్ని మీ మండల పరిధిలోని విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేసే విధంగా ఎంఈఓలు ప్రచార కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఇందుకు సంబంధించి రెండు పోస్టర్లను ఎంఈఓలకు పంపడం జరుగుతుం దన్నారు. ఈ పోస్టర్లను కనీసం 3:5 అడుగు సైజులో ఫ్లెక్సీలుగా ముద్రించి, ఆయా మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయాల దగ్గర ప్రదర్శించాల న్నారు. అలాగే లోకల్ మీడియాకు, ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. మంగళవారంలోపు రేపటి లోగా ఫ్లెక్సీలు ముద్రించి, ప్రదర్శించి ఆ ఫోటోలను వెంటనే పంపించాలని ఎంఈఓలను ఆదేశించారు.

## 117 జీవో రద్దు చేయాలి

### - ఓపిఎస్ పునరుద్ధరించాలి - ఫోర్టో విజ్ఞప్తి



మాట్లాడుతున్న ఫోర్టో నేత కరణం హరికృష్ణ

అనంతపురం న్యూటౌన్, మార్చి 4 ప్రభాతవార్త

.స్థానిక ఉపాధ్యాయ భవనంలో జరిగిన అనంతపురం జిల్లా ఫోర్టో సమావే శంలో రాష్ట్రచైర్మన్ కరణం హరికృష్ణ మాట్లాడుతూ.. విద్యారంగ అస్తవ్యస్థకు కారణమైన 117 జీవో రద్దు చేయాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమాజిక భద్రత కలిగిన ఓపిఎస్ పునరు ద్ధరించాలని కోరారు. పాత హెచ్‌ఆర్‌ఏ స్లాబులు కొనసాగించాలన్నారు. ఉద్యోగులకు రావాల్సి న బకాయిలు చెల్లించా లన్నారు. మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎం.లక్ష్మినారాయణ (పిఎస్‌హెచ్‌ఎం), సెక్రెటరీ జనరల్ వెంకటనారా యణ రెడ్డి (డిటిడబ్ల్యూఏ) వై.ఆదిశేషయ్య(ఎస్‌ఎల్‌టిఏ), జి.శివయ్య (ఎస్‌టియుఎస్) శ్రీనివాసులు (ఏపిఎస్‌ఏపిఈఏ), వెంకటేష్(డిటిడబ్ల్యూఏ), ఉమామహేశ్వర్ (బిసిటియు) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ పోతన్న వర్ధంతి వేడుకలు



కామ్రేడ్ పోతన్నకు నివాసలులు అర్పిస్తున్న దృశ్యం

శింగనమల, మార్చి 4 ప్రభాతవార్త

ఏపి రైతు సంఘం నియోజకవర్గ మాజీ అధ్యక్షులు కామ్రేడ్ పోతన్న 4వ వర్ధంతి వేడుకలు మండల పరిధిలోని చిన్న జలాల పురం గ్రామంలో ఆయన స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ.. రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా సిపిఐ మండల సహాయ కార్యదర్శిగా అనేక సంవత్సరాలుగా పేద బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడిన కామ్రేడ్ పోతన్న జీవితం నేడు ఆదర్శమని నిత్యం పేద ప్రజల సమస్యల కోసం పాటుపడిన వ్యక్తి కామ్రేడ్ పోతన్న అమరుడై నేటికి 4 సంవత్సరాలు అయిందని ఈ సందర్భంగా ఆయన స్తూపం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామ్రేడ్ పోతన్న కుటుంబ సభ్యులు కె.నాగమణెమ్మ, కె.చంద్రశేఖర్, రాము, చంద్రకళ, అనురాధ, నరసింహులు, నియోజకవర్గ అధ్యక్షులు మధుయాదవ్, చేనేత మండల కార్యదర్శి చేనేత మధు, వ్యవసాయ సంఘం మునిస్వామి, రూప్లానాయక్, నరసింహారెడ్డి, రంగయ్య, దుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

## రా కదలిరా సభకు కదిలి వెళ్లిన మండల టిడిపి నేతలు



బహిరంగ సభ వద్ద టిడిపి నేతలు

.శింగనమల, మార్చి 4 ప్రభాతవార్త

.పెనుకొండలో నిర్వహించిన రా కదలిరా బహిరంగ సభకు మండల టిడిపి నేతలు సోమవారం తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతి రేకంగా పెనుకొండ నియోజకవర్గ పరిధిలోని కియా సంస్థకు ఎదు రుగా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో నిర్వహి ంచిన భారీ బహిరంగకు అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో పు ట్లూరు మండల కన్వీనర్ బాలరంగయ్య, మాజీ మార్కెట్‌యార్డు డైరెక్టర్ మాసుల్ చంద్ర మోహన్, నిట్టూరు శివాజీ బండమీదపల్లి చెంద్రాయుడు, లోలూరు నారాయణస్వామి తదితరులు సభకు హాజరయ్యారు.

## మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రా కదలిరా సభ దృశ్యమాలిక

































## జర్నలిస్టుల రాష్ట్రస్థాయి క్రికెట్‌తో చాటిన ఐక్యత

### - ప్రతి ఏడాది రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ నిర్వహిస్తాం - అనంత జర్నలిస్టుల విజయం

### - ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్‌యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి



మాట్లాడుతున్న మచ్చా రామలింగారెడ్డి

అనంతపురం, మార్చి 4 ప్రభాతవార్త ప్రతినిధి

రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడంతో రాష్ట్ర వ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఒకటేనని ఐక్యత చాటారని జర్నలిస్టులు అందరూ ఒకే కులం అని నిరూపించారని మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అన్నారు. అనంతలో రాష్ట్రస్థాయి జర్నలిస్టుల ఐక్యత క్రికెట్ టోర్నమెంట్ ముగిసిన సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడారు. అనంతలో రాష్ట్రస్థాయి జర్నలి స్టుల ఐక్యత క్రికెట్ టోర్నమెంట్ ముగిసిన సందర్భంగా మచ్చా రామలింగారెడ్డి మాట్లాడారు. అనంతలో జరిగిన రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం కావడంతో ప్రతి ఏడాది ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలోరాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. అనంతలో వారం రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి జర్నలిస్టు క్రికెట్ విజయ వంతం చేయడంలో అనంతపురం వర్కింగ్ జర్నలిస్టులు విశేషంగా కృషి చేశారని వారందరి సహకారంతో గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతలో రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ నిర్వ హించగలిగామని ఈ విషయం అనంతపురం జర్నలిస్టులకు అంకితం అనంత జర్నలి స్టుల స్పూర్తి రాష్ట్రంలో ఇతర జిల్లాలకు కూడా స్ఫూర్తినిస్తుందని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. నిత్యం పని పొత్తిడితో ఉన్న జర్నలిస్టు మిత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా అనంతలో టోర్నమెంట్ నిర్వహించడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల వర్కింగ్ జర్నలిస్టులు ఈ టోర్న మెంట్‌లో పాల్గొని చరిత్ర సృష్టించారని కడప జట్టు విన్న ర్స్‌గా, వైజాగ్ జట్టు రన్నర్స్‌గా గెలుపొందిన విషయం తెలిసిందే అని కర్నూలు, చిత్తూరు, నెల్లూరు , ఈస్ట్ గోదావరి, వైజాగ్, అనకాపల్లి, ఇతర జిల్లాల నుంచి వర్కింగ్ జర్నలిస్టులు అందరూ ఈ టోర్నమెంట్‌లో పాల్గొనడం అభి నందనీయమని మచ్చా రామలింగారెడ్డి అన్నారు. టోర్నమెంట్ విజయవంతం కావడానికి సహకరించిన రాష్ట్ర స్థాయి జర్న లిస్టు క్రికెట్ కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్లు గౌతమి, ఆనంద్‌బాబు, ఎస్పీ అన్బురాజన్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు అందరికీ అభినందనలు తెలుపుతున్నామని మచ్చా రామలింగారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ అన్నారు. వారం రోజులు పాటు మీడియా వారు కూడా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా చిన్న పత్రికలు యూట్యూబ్ చానల్స్ అందరూ కూడా సహకారం అందించి విజయ వంతం చేశారని వారికి కూడా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ తరపున అభినందనలు తెలుపుతున్నామని మచ్చ రామలింగారెడ్డి అన్నారు.